the timbaktu collective
life, we celebrate you

టింబక్టు కలెక్టివ్

# చిన్నారి నేస్తం

సంచిక : 33 పుటలు : 24 జనవరి - ఫిబ్రవరి 2026



చిగురు

అకర్షణీయం | అహ్లాదకరం | అసక్తికరం | అమూల్యం | అపురూపం

పిల్లల కోసం పిల్లల ద్వారా రూపొందించిన పత్రిక!

the timbaktu collective
life, we celebrate you

**టింబక్టు కలెక్టివ్**
**చైల్డ్ లైన్ నెంబరు**
**8374843284**





కె. దీక్ష , ఆరో తరగతి

## పత్రిక కోసం సహాయ సహకారాలు

సహకారం: చిగురు టీం

ముఖచిత్రం, డిజైనింగ్: అడవి రాముడు

బొమ్మలు : బాలల సంఘాల పిల్లలు, మిళిత పిల్లలు

సంపాదకీయం :





ముద్రణ: ఐ.ఎఫ్.ప్రింటర్స్, పెనుకొండ.




**ప్రియమైన మిత్రులారా!**

అందరికీ శుభాకాంక్షలు.

**సంపాదకీయం**

పాట

## అడవిలో సందడి

బరబర తవ్వే చిట్టి ఎలుక
సరసర పాకే పెద్ద పాము
అటు ఇటు చూసే కుందేలు
చెంగు చెంగున ఎగిరే జింకలు ॥

అడవికి రాజు సింహము
యుక్తులు పన్నే నక్కలు
కొమ్మలపై కోతి గంతులు
పురివిప్పి ఆడే నెమళ్ళు ॥

బరబర ఎలుక తవ్వుతుంటే
సరసర పాము వెళ్తుంటే
సింహం రాజు గర్జిస్తుంటే
నక్క తెలివిగా చూస్తుంటే ॥

కుందేలు పరుగు తీయగ
జింకలు చెంగున దూకగ
కలిసి అడవిలో ఆడగ
కలతలేవి లేవుగా.. ॥

హాయి హాయిగా ఆడుదాం
అందరు కలిసి పాడుదాం! ॥

ఎం. ప్రణీత, కృష్ణ జింక బాలల సంఘం
ముష్టి కోవెల

**కృతజ్ఞతలతో...**
**మీ సంపాదక బృందం.**

**ప్రైవేట్ సర్క్యులేషన్ కోసం మాత్రమే**



the timbaktu collective

life, we celebrate you

# ఇది నా పుస్తకం

నా పేరు:..........................................

తరగతి:............................................

బాలల సంఘం:................................

గ్రామం:.........................................

మండలం:......................................



సి.శృతి 8వ తరగతి, వెల్దుర్తి ,
గులాబి బాలల సంఘం

# ఇందులో

1. గుణింతాలతో కథ : అడవి పాఠం..............05
2. సూక్తులు - పొడుపు కథలు,జోకులు..........06
3. మేము రాసిన కథ: రైతు ధైర్యం................07
4. గేయాలు............................................08
5. బొమ్మకు రంగులు వేద్దాం!......................09

6. బాలసాహిత్యం... అమ్మ - పాప................10
7. జనరల్ నాలెడ్జ్ , బాధ్యత కథ..................11
8. బాలల హక్కులు:మనం తెలుసుకుందాం!....12
9. అద్భుత ప్రపంచం...................................14
10. పాట- సహజ సిద్ధ................................15



ఏ.ఎస్.దానిస్ అర్ఫాన్ ,రొద్దం,
అంబేద్కర్ బాలల సంఘం



ఎం.అశ్విత, 9వ తరగతి,
గంగినేపల్లి ,చిలుక బాలల సంఘం



ఎం.ప్రభాస్, ఎం. పృథ్వి
కృష్ణ జింక బాల సంఘం, ముష్టి కోవెల



బి.భారతి, 8వ తరగతి, బాలగంగాధర్ తిలక్ బాలల సంఘం

11. కథకు బొమ్మ:..తాబేలు - కుందేలు...........16
12. ఊహావిహారం మరియు సైన్సు ..............17
13. ఇంగ్లీష్ మరియు తెలుగు కథ................18
14. లాజికల్ రీజనింగ్.............................19
15. ఇంగ్లీష్ - వింగ్లీష్.....where................20

16. నేను గీసిన చిత్రం............................21
17. నేను గీసిన చిత్రం............................22
18. మాక్ అసెంబ్లీ.................................23
19. పిల్లల కార్యక్రమాలు ........................24



మనోజ్ సాయి, ఆరో తరగతి,
బూది పల్లి, కందిరీగ బాలల సంఘం

కింది గుణింతాలను కలుపుతూ పదాలను రాద్దాం!.

అ — డవి ________
అ — రటి ________
అ — టక ________
అ — తిథి ________
అ — ణగ ________

అ — ధికం ________
అ — ధికారం ________
అ — భయం ________
అ — రచేయి ________

కింది పదాలను గీతలకు తగిన విధంగా రాద్దాం!

అధికం అవసరం

---------------------------------
---------------------------------


అపకారం అతిథి

---------------------------------
---------------------------------

అధికారం అణగ

---------------------------------
---------------------------------





## అడవి పాఠం

అనగనగా ఒక విశాలమైన అందమైన అడవి ఉండేది. ఆ అడవిలో చాలా జంతువులు, రంగు రంగుల పక్షులు, పొడవైన వృక్షాలు, నిదానంగా పారే వాగులు ఉండేవి.
అడవి అంతటా సహజమైన అందాలతో మెరిసిపోతూ ఉండేది.

ఒక రోజు సమీపంలోని ఊరు నుంచి కొంత మంది బాలబాలికలు మొదటిసారి ఆ అడవిని చూడడం, అడవిని చూసిన వెంటనే వారి ముఖంలో ఆనందం కనపడడం జరిగినది.

బాలబాలికలు పరుగులు పెడుతూ ఆడుకుంటూ, పాటలు పాడుతూ చాలా సంతోషంగా గడిపారు.

ఒక బాలిక అందమైన పూలు, ఆకులు, వృక్షాలు,వాగులు చూసి, "ఎంత అందంగా ఉంది !" అనుకుంది.

వెంటనే ఒక పేపరుపై తను చూసిన అందాలను గీయడం చేసినది. మరో బాలుడు అడవి ఏవిధంగా పెరుగుతుందో తెలుసుకోవాలని రాసుకుని, అడవిని పరిశీలించి చూశాడు.

ఈ విధంగా బాలబాలికలు పక్షుల పులకరింపులు వింటూ, పాటలు పాడుతూ ఆనందంగా గడిపారు.
కాసేపటికి బాలిక గీసిన అడివి అందం చూశారు. " ఆహా ! ఎంత అందంగా ఉంది!" అని అందరూ పొగిడారు.

తనకు చాలా సంతోషమైంది. ఆ రోజు వారు ఒక మంచి అడవిని చూశామని, ఇలాంటి అడవులను కాపాడేలాగా తమ వంతుగా కొంచెం ఏదైనా పనిని చేయగలమని, చేయాలని తెలుసుకోగలిగారు.

జి. పూజ శ్రీ, 6వ తరగతి, కురబవాండ్లపల్లి
పి.వర్షిని, 5వ తరగతి , పెనుకొండ

1. రాత్రి పూసే పూలు పగలయ్యే సరికి మాయం?
2. 100 మంది అన్నదమ్ములకు ఒకటే తాడు ?.
3. తోక లేని పిట్ట 90 ఊళ్ళు తిరుగుతుంది .
4. మీ ముంగిట్లో ముత్యాలు గొలుసు వేసే వాళ్లే గాని తీసే వాళ్ళు లేరు.
5. పచ్చని భవనం తెల్లని గదులు నల్లని భటులు.
6. ఎగిరిన ఎగురును ఉరికిన ఉరుకును?
7. ఎంత దానం చేసిన తరగనిది, అంతకంతకు పెరిగేది ఏమిటది.?
8. గుంటలో జన్మించి గుడిసెలో జీవించి సంతలో నిలబడి పంక్తిలో వాలింది.
9. కుడిత తాగదు, మేత మేయదు, కానీ కుండకు పాలిస్తుంది.
10. కొమ్ములుంటాయి కానీ ఎత్తు కాదు అంబారి ఉంటుంది కానీ ఏనుగు కాదు.
11. సన్నని స్తంభం ఎక్కలేరు దిగలేరు ఏమిటది?
12. పొట్టలో వేలు నెత్తి మీద రాయి ఏమిటది?
13. ఎర్రవాడొస్తే నల్లవాడు పారిపోతాడు. వాళ్ళు ఎవరు?
14. పోకంత పొట్టోడు ఇంటికి గట్టోడు?
15. నాట్యగత్తె ఎప్పుడూ లోనే నాట్యం చేస్తుంది.?
16. ధనం లేని ఊరు సంతోషం లేని ఇల్లు ఏమిటది.?
17. ఎంత స్నానం చేసినా వాసన పోనిది ఏమిటి.?
18. ఎనిమిది ఎముకలు తట్టెడు పేగులు.
19. అడ్డ గోడ మీద ఆకుల గంప అటు పీకిన రాదు ఇటు పీకిన రాదు ఏమిటది.?
20. బడబడ చెట్టుకి బండెడు కాయలు?

బి. మీనాక్షి ,7వ తరగతి, కుంటిమద్ది .
ఎస్ .హుస్నాబేగం , 7 వ తరగతి. నాగలూరు. సీతాకోక బాలల సంఘం
హెచ్. కృపారాణి , 8వ తరగతి , ఆర్. లోచర్ల , శాంతి బాలల సంఘం
రుచిత, శేషాపురం, తాబేలు బాలల సంఘం
యూ రాధిక , 7 వ తరగతి ,తాబేలు బాలలసంఘం శేషాపురం

1. తారలు 2.చీపురు 3.ఉత్తరం 4. ముగ్గు 5 .సీతాఫలం 6.నీడ 7.విద్య
8.చేప 9. తాటి చెట్టు 10 .నత్త 11. సూది 12.ఉంగరం 13. సూర్యుడు చంద్రుడు
14.తాళం కప్ప 15.నాలుక 16.అడవి 17.చేప 18. మంచం 19. పుట్టుమచ్చ
20.ఈత కాయలు

## పొడుపు కథలు, జోకులు ...

1. టీచర్: నీవు స్కూల్‌కు ఆలస్యంగా ఎందుకు వచ్చావు?
బాబు: రోడ్డుపై School Ahead Go Slow అని రాసుంది కాబట్టి లేట్ అయింది.

2.టీచర్: Earth ఎలా తిరుగుతుందో చెప్పు.
బాబు: నేను లేవగానే గదే తిరిగింది టీచర్

3. చంటి: అమ్మా నాకు జ్వరం వస్తోంది.
అమ్మ: ఎక్కడ?
చంటి: స్కూల్ దగ్గరికి వెళ్తున్నప్పుడు వస్తోంది.

4.టీచర్: మీరు ఎక్కడ ఉంటారు?
బాబు: ఇంట్లో!

5. అమ్మ: నీ పుస్తకం ఎక్కడుంది?
బాబు: అమ్మా... అది స్కూల్‌కు పోయింది... నేను మాత్రం ఇంటికి వచ్చా.

6. నాన్న: పుస్తకం ఎక్కడ?
చంటి: టీవీ కింద!
నాన్న: ఎందుకు?
చంటి: టీవీ చూస్తూ చదవాలి కదా!

7. అమ్మ: నీ షూలు ఎందుకు బురదగా ఉన్నాయి?
చంటి: రోడ్డే బురదగా ఉంది అమ్మా, షూలు కాదు.

8. చంటి: నేను పెద్దయ్యాక పోలీస్ అవుతాను.
మిత్రుడు: ఎందుకు?
చంటి: సైరన్ పెట్టుకుని ఊరంతా తిరగాలి

9. టీచర్: నీ పేరు ఎలా ఉచ్చరిస్తారు?
బాబు: నన్ను పిలిచి చూడండి టీచర్

10.నాన్న: సైలెంట్‌గా ఉండు.
బాబు: అది ఎలా చేస్తారు నాన్నా? యూట్యూబ్‌లో వీడియో ఉందా?



# రైతు ధైర్యం

రామాపురం అనే చిన్న గ్రామంలో రాము అనే కష్టపడే రైతు ఉండేవాడు. ఉదయం సూర్యుడు ఉదయించేలోపే లేచి, తన పొలానికి వెళ్లి మొక్కలను చూసుకోవడం ఆయనకు ఎంతో ఇష్టం. "పొలం నా కుటుంబం లాంటిదే" అని ఎప్పుడూ చెప్పేవాడు.
ఒక రాత్రి ఆకాశం నల్లగా మారింది. గాలి బలంగా వీచింది. వెంటనే భారీ వర్షం మొదలైంది.
మెరుపులు మెరుస్తూ, మేఘాల గర్జనలు వినిపించాయి. ఒక్కసారిగా "ధమ్!" అని పెద్ద శబ్దం వచ్చింది.

"ఎక్కడో పిడుగు పడినట్టుంది." అని రాము అనుకున్నాడు. కానీ చీకటి ఎక్కువగా ఉండటంతో బయటికి వెళ్లలేకపోయాడు.

అక్కడ గ్రామస్తులు చాలామంది నిలబడి ఉన్నారు. దగ్గరికి వెళ్లి చూసే సరికి పిడుగు పడిన చోట నేల మొత్తం చెదిరిపోయింది! కొంత పంట కూడా నష్టపోయింది.

రాముకు కాసేపు బాధ వేసింది. కానీ వెంటనే ధైర్యంగా ఆలోచించాడు.

"ప్రకృతి పరీక్షిస్తుంది... కానీ మనం ప్రయత్నం ఆపకూడదు!" అని తనకుతానే చెప్పుకున్నాడు.

అతను మళ్లీ తిరిగి కొత్తగా పని మొదలు పెట్టాడు. మొదట నేలను సరిచేశాడు.తర్వాత మళ్లీ దున్నించాడు. మంచి విత్తనాలు ఎంపిక చేసి జాగ్రత్తగా వేశాడు.


మరుసటి రోజు ఉదయం పొలానికి వెళ్లి చూడగా పిడుగు పడినచోట మొలకలు వచ్చాయి, రాము ఆశ్చర్యపోయాడు.

నీరు సరైన సమయానికి పెట్టాడు. మొక్కలను ప్రేమగా చూసుకున్నాడు. రోజులు గడిచాయి. చిన్న మొక్కలు పెద్దవయ్యాయి. పచ్చగా ఊగే పంటను చూసి రాము ముఖంలో చిరునవ్వు మెరిసింది.

కోత సమయం వచ్చింది. బంగారు రంగులో మెరిసే ధాన్యం పొలమంతా నిండిపోయింది. గ్రామస్తులు కూడా ఆశ్చర్యపోయారు. "రాము ధైర్యమే ఈ పంటను పెంచింది!" అని అందరూ ప్రశంసించారు.

ధాన్యం అమ్మిన రాముకు మంచి ఆదాయం వచ్చింది. కానీ అతనికి వచ్చిన నిజమైన సంపద ఆత్మవిశ్వాసం.
కష్టాలు వచ్చినా ధైర్యంగా ప్రయత్నిస్తే విజయమే మన వెంట వస్తుంది.

కే.ఇందుప్రియ, 9వ తరగతి,
గుట్టూరు, లిల్లీ బాలల సంఘం



ఆటలమ్మ ఆటలు
అల్లరి చిల్లరి ఆటలు

పాటలమ్మ పాటలు
పల్లె పిల్లల పాటలు

మాటలమ్మ మాటలు
మంచి మమత మాటలు

సినిమాలమ్మ సినిమాలు
సరదా సరదా సినిమాలు

చదువులమ్మ చదువులు
చక్కనైన చదువులు

పాఠాలమ్మ పాఠాలు
ప్రగతిని తెచ్చే పాఠాలు

ఇ.సవిత, ఆరవ తరగతి
చంద్రాయుడు స్వామి బాలల సంఘం
అక్కం పల్లి, రామగిరి మండలం

కింది గేయాలను అభినయంతోటి బాగాపాడుదాం!.
మనకు నచ్చిన లయతోటి ఎక్కువ సార్లు పాడుదాం!

గేయం




ఈ.గంగోత్రి, 9వ తరగతి, చోలేమర్రి, మదర్ తెరిసా బాలల సంఘం

# రంగురంగుల పువ్వులు

పువ్వులే పువ్వులు మా తోట పువ్వులు
ఎన్నెన్నో పువ్వులు ఎన్నెన్నో రంగులు
మా పచ్చటి తోటలో రంగురంగుల పువ్వులు
తేనెటీగలుండేటి ఘుమాలించే పువ్వులు ॥ పువ్వు ॥

ఎర్ర ఎర్ర పువ్వులు మా తోట పువ్వులు
మా పచ్చటి తోటలో ఎర్ర ఎర్ర పువ్వులు
రంగురంగుల పువ్వులు రోజాల పువ్వులు
అందమైన పువ్వులు మందారం పువ్వులు ॥ పువ్వు ॥

పసుపు పచ్చ పువ్వులు మా తోట పువ్వులు
మా పచ్చటి తోటలో పసుపు పచ్చ పువ్వులు
బంతి లాంటి పువ్వులు పచ్చబంతి పువ్వులు
సొగసైన పువ్వులు సూర్యకాంతి పువ్వులు ॥ పువ్వు ॥

తెల్ల తెల్ల పువ్వులు మా తోట పువ్వులు !
మా పచ్చటి తోటలో తెల్ల తెల్ల పువ్వులు
సొంపైనా పువ్వులు సుగంధాల పువ్వులు
గుమాలించే పువ్వులు గుండుమల్లె పువ్వులు ॥ పువ్వు ॥

కాషాయం పువ్వులు మా తోట పువ్వులు
మా పచ్చటి తోటలో కాషాయ పువ్వులు
కనకమైన పువ్వులు కనకంబర పువ్వులు
చక్కనైన పువ్వులు చేమంతి పువ్వులు ॥ పువ్వు ॥

రచన: బి.హనుమంతప్ప, చిగురు




ఏ.రుచిత,7వ తరగతి,
తాబేలు బాలల సంఘం

చిట్టి చిలకమ్మా – మెల్లిగ రావమ్మా
బలపం పట్టమ్మా – బడికి రావమ్మా
పలక పట్టమ్మా – పదము రాయమ్మా
పెన్సిల్ పట్టమ్మా – పేరు రాయమ్మా
పెన్ను పట్టమ్మా – పాట రాయమ్మా
పాట పాడమ్మా – పండు తినమ్మా
పండు తినమ్మా – పైకి ఎగరమ్మా

రచన: బి.హనుమంతప్ప, చిగురు

కింది బొమ్మకు నచ్చిన రంగులు వేద్దాం!
బొమ్మ మొత్తం రంగులతోటి నింపుదాం!





# పదవినోదం



| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 పూ | | | 2 రా | | |
| | 3 తా | | | | |
| 4 | | | 5 ను | 6 దు | |
| 7 సం | | | | | |
| | 8 మ | | 9 కా | | 10 ల |
| 11 అ | | | | | |

## ఆధారాలు


1.చెట్టులో కాయలు కన్నా ముందు వచ్చేది.
2. చిలక పలుకులు పలికేది చివరి రెండు అక్షరాలుమాయమయ్యాయి.
3. "డేట్" నీ తెలుగులో ఏమంటారు.
5. కుంకుమ పెట్టుకునే చోటు
7. కూరగాయలు కొనే చోటు.
8. అల్లుడా ------చిరంజీవి సినిమా
11. పవన్ కళ్యాణ్ సినిమా.
ఒక పుణ్యక్షేత్రం పేరు.

## నిలువు:

2. ముస్లింల పవిత్ర గ్రంథం గజిబిజి అయింది.
4. ఎవరిని -----చేయకుండా నిజాయితీగా ఉండాలంటారు.
6.అంగడి ,కొట్టు---సరుకులు అమ్మే చోటు.
9. గ్యాస్ ట్రబుల్ వస్తే ఉప్పు ౹ -మసాలా వద్దంటారు.
11. "తల" తలకిందులైంది.

రచన: అలివేలమ్మ, చిగురు.

# పద్యం - భావం



శ్రద్ధలేని ఎడల చదువు సాములు రావు
శ్రద్ధయున్న రాని చదువు లేదు
శ్రద్ధ కలిగేనేని చంద్రమండల యాత్ర
సులభ సాధ్యమగు తెలుగు బిడ్డ!


## సరళమైన భావం

శ్రద్ధ లేకపోతే, మనం ఎంత చదివినా, ఎన్ని విద్యలు నేర్చుకున్నా అవి మనకు అబ్బవు. శ్రద్ధ ఉంటే, లోకంలో మనం నేర్చుకోలేని చదువు అంటూ ఏదీ ఉండదు.

మనకు గనుక పని మీద శ్రద్ధ ఉంటే, ఆకాశంలో ఉన్న చంద్రుడి దగ్గరకు వెళ్లడం కూడా చాలా సులభం అవుతుంది.

జి.మానస, 6వ తరగతి.
ఆర్. లోచర్ల.

# అమ్మ - పాప




రచన: రాధ మండువ, రిషీవ్యాలీ స్కూల్

# బాధ్యత

---

న్యూఢిల్లీలో ఒక పెద్ద పరిశోధనా కేంద్రం ఉండేది. అక్కడ శ్రీనివాసన్ అనే శాస్త్రవేత్త పని చేసేవారు. ఆయన చాలా కష్టపడి పని చేసే వారు.

ఒక రోజు సాయంత్రం 7 గంటలు అయ్యేసరికి ఆయన అలసిపోయి ఇంటికి వచ్చారు. తలుపు తెరిచిన వెంటనే ఒక్కసారిగా గుర్తొచ్చింది.

"అయ్యో! నా బాబుని పార్క్ కి తీసుకెళ్తానని మాటిచ్చాను కదా! వాడు ఎంత ఎదురు చూసుంటాడు!" అని ఆందోళనపడ్డారు. అతను వెంటనే భార్యను అడిగాడు."బాబు ఎక్కడ? కోపంగా ఉన్నాడా?"

భార్య మాత్రం నవ్వుతూ,"మీకు నిజంగా తెలియదా?" అంది. శ్రీనివాసన్ ఆశ్చర్యపోయాడు. "ఏమైంది? చెప్పు త్వరగా!"

ఆమె మెల్లగా చెప్పింది --"ఈ రోజు సరిగ్గా 5 గంటలకు ఒక మంచి మనిషి కారులో వచ్చారు. 'శ్రీనివాసన్ గారు బిజీగా ఉన్నారు. కానీ పిల్లాడికి ఇచ్చిన మాట నిలబెట్టాలి. అందుకే నేను తీసుకెళ్తాను' అని చెప్పి మన బాబుని పార్క్ కి తీసుకెళ్లారు."

శ్రీనివాసన్ ఇంకా ఆశ్చర్యపోయాడు.
అంతలో గేటు దగ్గర కారు ఆగింది. బాబు ఆనందంగా లోపలికి పరుగెత్తుకుంటూ వచ్చాడు. "నాన్న! నేడు నాకు చాలా సరదాగా గడిచింది! రాకెట్లు ఎలా ఎగురుతాయో కూడా చెప్పారు!" అని ఉత్సాహంగా చెప్పాడు.

బాబు వెనక ఒక సాదాసీదా వ్యక్తి లోపలికి వచ్చారు. చిరునవ్వుతో అన్నారు, "పిల్లలకు ఇచ్చిన మాట నిలబెట్టడం చాలా ముఖ్యమైన బాధ్యత." ఆ వ్యక్తిని చూసిన వెంటనే శ్రీనివాసన్ ఆశ్చర్యంతో నిలబడ్డారు. ఆయన కళ్లలో ఆనందం మెరిసింది. ఎందుకంటే ఆయన ఒక సాధారణ మనిషి కాదు...

దేశం ప్రేమించిన గొప్ప శాస్త్రవేత్త, మనందరికీ ప్రేరణైన మహానుభావుడు, డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారు.

ఆ రోజు శ్రీనివాసన్ ఒక గొప్ప పాఠం నేర్చుకున్నారు, బాధ్యత అంటే మాట నిలబెట్టడం. చిన్న మాటైనా పెద్దదే!



సేకరణ : గుణ,
సహకారం : అలివేలమ్మ

## తెలుసుకుందాం ..

జనరల్ నాలెడ్జ్

1.ప్రపంచంలో కెల్లా అతి పొడవైన డ్యాం ఏ దేశంలో ఉంది? ( )
ఏ. అమెరికా బి.చైనా సి.ఇండియా డి .ఇటలీ

2. మన జాతీయ నది ఏది? ( )
ఏ. బ్రహ్మపుత్ర బి.గోదావరి
సి. తుంగభద్ర డి. గంగా నది

3. మన జాతీయ నినాదం ఏమిటి? ( )
ఏ. వందేమాతరం బి. సత్యమేవ జయతే
సి.హిందూ సితా హమారా డి. సారే జహాసే అచ్చా

4. మన జాతీయ జంతువు ఏది? ( )
ఏ. పులి బి. సింహం సి. ఏనుగు డి.ఆవు

5. మన జాతీయ పుష్పం ఏమిటి? ( )
ఏ. లిల్లీ బి.తామర సి.గులాబీ డి. మల్లె

6. భారత దేశపు జాతీయ గీతాన్ని ఎవరు? స్వరపరిచారు? ( )
ఏ.శ్రీ అరబిందో బి. రవీంద్రనాథ్ ఠాగూర్
సి.బంకిం చంద్ర చటర్జీ డి .మహమ్మద్ ఇక్బాల్

7.భారతదేశ జాతీయ వారసత్వ జంతువు ఏది? ( )
ఏ.గుర్రం బి.ఒంటె సి.పులి డి.ఏనుగు.

8. మన భారతదేశం యొక్క జాతీయ కరెన్సీ ఏమిటి? ( )
ఏ.డాలర్ బి.యూరో సి.దినార్ డి.రుపాయ్

9. మన జాతీయ గీతం ఏమిటి? ( )
ఏ.జనగణ మన బి.వందేమాతరం
సి.సారే జహాసే అచ్చా డి.హిందూస్తా హమారా

10. మన జాతీయ పక్షి ఏది? ( )
ఏ.గ్రద్ద బి.రామచిలక సి.నెమలి డి.పావురం

యూ రాధిక ,ఏడవ తరగతి
తాబేలు బాలల సంఘం, శేషాపురం

the timbaktu collective
life, we celebrate you

# మన గురించి మనం సులభంగా తెలుసుకుందాం!

రండి పిల్లలూ!
మన శరీరం, మన భావాలు, మన ఆలోచనలు, అలాగే మనం ఇతరులతో ఎలా ఉండాలో తెలుసుకుందాం.


ఏదైనా విషయం అర్థం కాకపోతే భయపడకుండా ప్రశ్నలు అడగడం చాలా మంచి అలవాటు.

ఈ పాఠాలు మన శరీరం మరియు ఆరోగ్యం గురించి ఉన్న నిజాలను సులభంగా అర్థం చేసుకునేలా చేస్తాయి. మనల్ని మనం గౌరవించడం, అలాగే ఇతరులను గౌరవించడం కూడా నేర్పిస్తాయి.
అయితే రండి... కలిసి నేర్చుకుందాం!

ఒక రోజు సాయంకాలం, స్కూలు బయట పిల్లలు అందరూ ఆనందంగా ఆడుకుంటున్నారు.





ఈరోజు మనం సెక్స్ మరియు జెండర్ మధ్య తేడా తెలుసుకోబోతున్నాం.'




జెండర్ అంటే సమాజం మనకు చెబుతుంది ఎలా మాట్లాడాలి, ఏ బట్టలు వేసుకోవాలి, ఏ ఆటలు ఆడాలి, ఏ పనులు చేయాలి. కానీ గుర్తుంచుకోండి పిల్లలూ ఇవి ప్రకృతి నియమాలు కాదు. ఇవి మనుషులు చేసుకున్న నియమాలు మాత్రమే.


## ఇంట్లో పనులు - ఎవరు చేస్తారు?





ఏ పని కూడా కేవలం అమ్మాయిలదో లేక అబ్బాయిలదో కాదు.





మన సమాజంలో చాలా చోట్ల ఇలా ఉంటుంది. అమ్మలు ఇంటి పనులు చేస్తారు. నాన్నలు బయట పని చేసి డబ్బు సంపాదిస్తారు. ఇలాంటివి సమాజం పెట్టిన నియమాలు. వీటిని జండర్ అంటారు. వీటిని మార్చవచ్చు. ఇవి ప్రకృతి నియమాలు కావు.




సెక్స్ అంటే ఏమిటి?

మనం పుట్టినప్పుడు మన శరీరాన్ని బట్టి చెప్పే విషయం. బిడ్డ పుట్టినప్పుడు డాక్టర్ బిడ్డ శరీరాన్ని చూసి ఆ బిడ్డ అబ్బాయా లేదా అమ్మాయా అని చెబుతారు.



"ఇప్పటి నుండి మీ ఇంట్లో, స్కూలులో ఎవరు ఏ పని చేస్తున్నారు గమనించండి. ఎందుకు చేస్తున్నారు అనేది ఆలోచించండి. "

పిల్లలందరూ నవ్వుతూ, ఆలోచిస్తూ తమ ఇళ్లకు వెళ్లిపోయారు.





రచన : గౌరీ ఎస్.కుమార్, టింబక్టు కలెక్టివ్

ఎస్. ముఖేష్ ,
కల్పవల్లి టీం .







# అద్భుత ప్రపంచం



హలో పిల్లలూ!
మన గ్రామంలో చాలా రకాల పక్షులు నివసిస్తున్నాయి. కొన్ని మన ఇంటి చుట్టూ ఉంటాయి. కొన్ని పొలాల్లో కనిపిస్తాయి. మరికొన్ని అడవుల్లో ఉంటాయి.

ప్రతి పక్షి తనకు నచ్చిన చోటనే నివసిస్తుంది. ఎందుకంటే వాటి ఆహారం, వాతావరణం, చెట్లు, నీరు వంటి అవసరాల ప్రకారం అవి తమ నివాసాన్ని ఎంచుకుంటాయి.

పక్షులను జాగ్రత్తగా చూస్తే వాటి రెక్కలు ఎన్నో అందమైన రంగుల్లో ఉంటాయి. వాటి శబ్దాలు చాలా మధురంగా ఉంటాయి. అవి ఎగిరే విధానం, చేసే విన్యాసాలు చూస్తే మనసు చాలా ఆనందంగా ఉంటుంది. పక్షులను ప్రేమించే వారిని పక్షి ప్రేమికులు అంటారు.

- పక్షుల గురించి ప్రత్యేకంగా చదివే ఒక శాస్త్రం కూడా ఉంది. దాన్ని ఆర్నిథాలజీ (Ornithology) అంటారు.
- పక్షులను అధ్యయనం చేసే శాస్త్రవేత్తలను ఆర్నిథాలజిస్ట్ (Ornithologist) అంటారు.

భూమి చాలా పెద్దది. ఇందులో అడవులు, పర్వతాలు, నదులు, పొలాలు వంటి ఎన్నో జీవావరణాలు ఉన్నాయి. శాస్త్రవేత్తలు "ఎక్కడ ఎలాంటి పక్షులు ఉంటాయి? అవి అక్కడ ఎందుకు ఉంటాయి? ఎప్పుడు వలస వెళ్తాయి? వాటి సంఖ్య పెరుగుతోందా? తగ్గుతోందా?" ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవడానికి ఒక అద్భుతమైన కార్యక్రమం ప్రారంభించారు.



ఇది ఒక సిటిజన్ సైన్స్ (Citizen Science) కార్యక్రమం. అంటే సాధారణ ప్రజలు కూడా శాస్త్రవేత్తలకు సహాయం చేయగలరు!
ఈ కార్యక్రమం ఎందుకు చేస్తారు? దీని ద్వారా:
1. ప్రపంచంలో ఉన్న పక్షుల సంఖ్య తెలుసుకోవచ్చు.
2. వాతావరణ మార్పుల వల్ల పక్షుల నివాసాల్లో వచ్చిన మార్పులు గుర్తించవచ్చు.
3. ప్రజల్లో ప్రకృతి పట్ల ప్రేమ, అవగాహన పెరుగుతుంది.

మనం కూడా పాల్గొనవచ్చు .ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో నాలుగు రోజుల పాటు జరుగుతుంది. మనం కూడా మన ఇంటి దగ్గర, స్కూల్లో, తోటలో, పొలాల్లో, పార్కులో కనిపించే పక్షులను గమనించాలి. ఆ వివరాలను మొబైల్‌లో నమోదు చేయాలి. దానికి రెండు యాప్స్ ఉన్నాయి.

- eBird
- Merlin Bird ID

ఈ యాప్స్‌ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని, పక్షుల వివరాలను నమోదు చేయవచ్చు.
ఈ కార్యక్రమంలో భాగంగా కల్పవల్లి సంరక్షణ ప్రాంతంలో పిల్లలతో కలిసి పక్షుల గమనిక కార్యక్రమం ఫిబ్రవరి 13న ముష్టికోవెల, ఫిబ్రవరి 16న పోలేపల్లిలో నిర్వహించారు. పిల్లలు చాలా ఆనందంగా పాల్గొన్నారు. చుట్టూ ఉన్న పక్షులను గుర్తిస్తూ చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

2026 గణనలో భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచింది! మొత్తం 1,087 రకాల పక్షులు మన దేశంలో గుర్తించబడ్డాయి అని గణాంకాలు చెబుతున్నాయి.

పిల్లలూ!
మీరు కూడా ఒక పరిశోధకుడు కావచ్చు. ఉదయం బయటికి వెళ్లి పక్షులను గమనించండి. వాటి రంగులు, శబ్దాలు, ఎగిరే విధానం చూడండి.






the timbaktu collective
life, we celebrate you



# సహజ సిద్ధ



పల్లవి:

సహజ సిద్ధ పర్యావరణం మా పిల్లల గుణతత్వం
తెల్లమల్లె లాంటి మా వాళ్ళం  పరిమళాలను చల్లుతుంటాం
॥ సహజ సిద్ధ ॥

చరణం-1

ఆదరిస్తే అల్లుకుంటాం.. చీదరిస్తే ముడుచుకుంటాం
లేలేత మొగ్గలం మేము.. ప్రోత్సహిస్తే విచ్చుకుంటాం
॥ సహజ సిద్ధ ॥

చరణం-2

తెలుపు, నలుపు తేడా లేదు.. అన్ని రంగుల్లోనూ ఉన్నాం
ఊహల్లో ఊహించుకుంటాం.. ఇంద్రధనస్సులా వికసిస్తాం
॥ సహజ సిద్ధ ॥

చరణం-3

పచ్చని మొక్కల్లాగ, రంగురంగుల పుష్పల్లాగ
చిన్నని గింజలమే మేము.. పూల తోటలం అవుతాము
॥ సహజ సిద్ధ ॥

చరణం-4

చిన్నచిన్న మనసులతోనే.. పెద్దపెద్ద కలలు కంటాం
పసిమనసు మొక్కలమే మేము.. మీ స్ఫూర్తితో ఎదుగుతాము

ఆదరించి చూడు మమ్ములను.. ఆచరించి చూస్తాం మేము
నీ సహకారం మాకుంటే.. నింగినే తాకుతాము
॥ సహజ సిద్ధ ॥

రచన: వై. రామన్న, చిగురు ఫీల్డ్ కోఆర్డినేటర్
టింబక్టు కలెక్టివ్

కింది కథ చదివి, కథకు అనుగుణంగా
మీకు నచ్చిన విధంగా బొమ్మ గీద్దాం!

కథకు బొమ్మలు గీయండి.

## తాబేలు – కుందేలు స్నేహం

పిల్లలూ! ఇది మనందరికీ తెలిసిన పాత కథే. కానీ ఈ రోజు దీనిలో ఒక కొత్త కోణాన్ని చూసేద్దాం.

ఒక అడవిలో తాబేలు, కుందేలు అనే రెండు జంతువులు ఉండేవి. అవి చాలా మంచి స్నేహితులు. ఒక రోజు సరదాగా మాట్లాడు కుంటూ, "మనిద్దరిలో ఎవరు వేగంగా గమ్యానికి చేరతారు?" అని చర్చ మొదలైంది.

మాట మాట పెరిగి చిన్న గొడవగా మారింది. గొడవ పడటం కంటే ఒక చిన్న పందెం పెట్టి విషయం తేల్చుకుందాం అని నిర్ణయించు కున్నాయి. అడవిలో ఒక పెద్ద చెట్టును గమ్యంగా నిర్ణయించి పోటీ ప్రారంభించాయి.

"ఒకటి... రెండు... మూడు!" అని చెప్పగానే కుందేలు బాణంలా దూసుకుపోయింది. తాబేలు మాత్రం తన స్వభావం ప్రకారం నిదానంగా నడుస్తూ ముందుకు సాగింది.

కొంత దూరం వెళ్లిన కుందేలు వెనక్కి చూసింది. తాబేలు ఇంకా చాలా దూరంలో ఉంది. "అయ్యో! ఇది వచ్చేసరికి నాకు చాలా సమయం ఉంది" అని అనుకుని చెట్టు కింద కాసేపు విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకుంది. చల్లని గాలి తాకిడితో కుందేలు మెల్లగా నిద్రపోయింది.

ఇంతలో తాబేలు ఆగకుండా, అలసిపోకుండా, నెమ్మదిగా ముందుకు సాగింది. చివరకు గమ్యానికి చేరుకుంది. కొంతసేపటికి కుందేలు లేచి పరుగెత్తుకుంటూ గమ్యానికి చేరింది. కానీ అప్పటికే తాబేలు అక్కడ నిలబడి ఉంది!

ఈ కథ విన్న వెంటనే మనకు గుర్తొచ్చే సామెత "నిదానమే ప్రధానం." కుందేలు అతి ఆత్మవిశ్వాసంతో ఉండటం వల్ల ఓడిపోయిందని మనం అనుకుంటాం. అది కొంచెం సోమరితనంతో నిద్రపోయిందని కూడా అంటాం.
కానీ పిల్లలూ, ఇంకో మంచి ఆలోచన కూడా ఉంది కదా!
తాబేలు తన మంచి స్నేహితురాలు. కుందేలు తన స్నేహాన్ని ఎంతో మన్నించింది. "నా స్నేహితురాలు కూడా ఒకసారి గెలవాలి" అనే మనసుతో కుందేలు విశ్రాంతి తీసుకుందేమో!

నిజమైన స్నేహం అంటే ఇదే కదా? మనమే గెలవాలి అనుకోవడం కాదు, మన స్నేహితుడు గెలిచినా సంతోషపడటం.

పిల్లలూ! మనం కూడా మంచి స్నేహితులను సంపాదించుకుని, ఇలాంటి నిజమైన బంధాలను నిర్మిద్దాం.

రచన: అలివేళమ్మ , చిగురు



# ముష్టికోవెలలో 'సైన్స్ పండుగ'

'ముష్టికోవెల' ఒక అందమైన ఊరు. అక్కడ ఉన్న పాఠశాలలో బ్యాక్ టు బేసిక్స్ ఒక సెంటర్ (ట్యూషన్) నడుపుతున్నారు. ఒక రోజు అందరూ కలిసి 'నేషనల్ సైన్స్ డే' జరుపుకోవాలనుకున్నారు. అప్పటి నుండి ప్రతిరోజు ఒకటి-రెండు ప్రయోగాలు చేయడం తోటి మిత్రులతో పంచుకోవడం చేశాము. వారం రోజుల తరువాత 'నేషనల్ సైన్స్ డే' జరిపాము.

'గ్రామ స్థాయిలో' పిల్లల కోసం
'సైన్స్ డే' జరపడం ఇదే 'మొదటిసారి'.
కావున మీతో పంచుకోవడం సంతోషంగా ఉంది.

## చిన్నారి శాస్త్రవేత్తల సందడి

ఆ రోజు సుమారు 40 మంది పిల్లలమూ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నాము. స్నేహితులిద్దరూ కలిసి ఒక్కో టీమ్‌గా ఏర్పడి ఒక ప్రాజెక్టును తయారుచేశాము. అలా మొత్తం 20 రకాల సైన్స్ మోడల్స్ ప్రదర్శించాము. బాగా చేసిన 5 ప్రాజెక్టులను ఎంపిక చేసి బహుమతులు ఇచ్చారు. మిగిలిన అందరికీ కూడా ప్రశంసలు దక్కాయి!

ఈ పండుగకు టింబక్టు కలెక్టివ్ సంస్థ నుండి అక్కా అన్న వాళ్ళు వచ్చారు.పిల్లలను మెచ్చుకున్నారు. "మీరు చేస్తున్న ఈ ప్రయోగాలు మిమ్మల్ని గొప్ప ఆలోచనాపరులుగా మారుస్తాయి" అని వారు చెప్పారు.

## అందరి పండుగ

పిల్లలే కాదు, వాళ్ళ అమ్మ నాన్నలు కూడా బడికి వచ్చి పిల్లలు చేస్తున్న ప్రయోగాలను చూసి మురిసిపోయారు.టీచర్లు మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లల్లో కొత్త విషయాలు నేర్చుకోవాలనే కోరిక పెరుగుతుంది" అని ఎంతో సంతోషంగా చెప్పారు.

కార్యక్రమం చివరలో అందరికీ రుచికరమైన స్నాక్స్ పంచారు. అందరూ తిని, కొత్త విషయాలు నేర్చుకున్న సంతోషంతో ఇంటికి వెళ్లారు. "ప్రతి సంవత్సరం ఇలాగే సైన్స్ పండుగ జరుపుకుందాం" అని అందరూ కలిసి మాటిచ్చారు!

బ్యాక్ టు బేసిక్స్ సెంటర్ పిల్లలు,
ముష్టికోవెల,చెన్నేకొత్త పల్లి (మం) .

## ఊహావిహారం

కింది బొమ్మ ఆధారంగా పదాలు, వాక్యాలు, కథ, గేయం.... మనకు నచ్చిన విధంగా రాద్దాము!

### బొమ్మల ఆధారంగా ఊహించి కథ రాయండి.







# ఏనుగు పిల్ల
# The Baby Elephant



ఒక పెద్ద అడవిలో ఒక బలమైన ఏనుగు పిల్ల ఉండేది. దానికి కొంచెం గర్వం ఎక్కువ. చెరువు దగ్గరకు వచ్చే చిన్న జంతువులను నీళ్లు తాగనివ్వకుండా భయపెట్టేది.

In a big forest, there lived a strong baby elephant. But it was a little proud. It scared the small animals and did not let them drink water from the pond.



ఈ విషయం ఒక తెలివైన మొసలి గమనించింది. "ఈ ఏనుగు పిల్లకు ఒక మంచి పాఠం చెప్పాలి" అని అది ఆలోచించింది.

A wise baby crocodile noticed this. It thought, "This baby elephant must learn a good lesson."

ఒకరోజు ఏనుగు పిల్ల నీళ్లు తాగడానికి చెరువు దగ్గరకు వచ్చింది. అ పిల్ల మొసలి దాని కాలు పట్టుకుంది! ఏనుగు పిల్ల భయంతో అల్లాడిపోయింది.


One day the baby elephant came to drink water. Suddenly, a baby crocodile caught its leg! The elephant became very frightened.

పిల్ల మొసలి ఇలా అంది " ఒక పందెం నువ్వు గెలిస్తే నిన్ను వదిలేస్తాను. నేను గెలిస్తే ఇకపై ఎవరినీ బాధ పెట్టకూడదు."

The baby crocodile said, "Let us have a challenge! If you win, I will let you go. If I win, you must never trouble other animals again."

పందెం మొదలైంది. ఇద్దరూ బలంగా తాడు లాగారు. చివరికి ఏనుగు పిల్ల చెరువులో పడిపోయింది! పిల్ల మొసలి గెలిచింది.

The challenge began. Both pulled the rope very hard. Finally, the baby elephant fell into the pond! The baby crocodile won.



ఏనుగు పిల్ల తన తప్పు తెలుసుకుంది. "క్షమించు! ఇకపై అందరం స్నేహంగా ఉందాము" అని మాట ఇచ్చింది. ఆ రోజు నుంచి అడవిలో అన్ని జంతువులు ఆనందంగా జీవించాయి.

The baby elephant understood its mistake. "Sorry! From now on we will all live as friends," it said.From that day, all the animals in the forest lived happily.

రచన: అఖిల, 4వ తరగతి, పోలేపల్లి

the timbaktu collective
life, we celebrate you

కింది లాజికల్ రీజనింగ్ చదివి, ఆలోచించి సరైన దానిని ఎంపిక చేద్దాం!
మీకు తెలియని వాటిని అడిగి తెలుసుకుందాం, అలానే వదిలేయకూడదు.



Logical Reasoning

# లాజికల్ రీజనింగ్

1. క్రింది వాటిలో గడ్డి తినే జంతువు ఏది? ( )
(ఎ) కుక్క (బి) కోడి (సి) పిల్లి (డి) మేక

2. దీనిలో గుంపునకు చెందని సరికాని దానిని గుర్తించండి? ( )
(ఎ) మిరపకాయ (బి) వంకాయ
(సి) మామిడికాయ (డి) బెండకాయ

3. వీటిలో క్రికెట్‌లో ఉపయోగించని వస్తువు ఏది? ( )
(ఎ) బ్యాట్ (బి) బాల్
(సి) వికెట్ (డి) బకెట్

4. ఇందులో గుంపునకు సరికానిది? ( )
(ఎ) కళ్ళు (బి) ముక్కు
(సి) నోరు (డి) ఎముకలు

5. మనిషి ప్రాణంతో ఉండటానికి అత్యవసరమైన భాగం ఏది? ( )
(ఎ) గుండె (బి) కళ్ళు
(సి) కాళ్లు (డి) నోరు

6. క్రింది వాటిలో అబ్బాయి పేరు ఏది? ( )
(ఎ) సీత (బి) రాము
(సి) గీత (డి) వసంత

7. క్రింది వాటిలో అమ్మాయి పేరు ఏది? ( )
(ఎ) రాము (బి) రాజు (సి) రోజా (డి) రమేష్

8. తలలో పెట్టుకునే పువ్వు కానీ మొక్క ఏది? ( )
(ఎ) చామంతి (బి) గడ్డి
(సి) మల్లె (డి) గులాబి

9. సాధారణంగా పూలు పూయని మొక్క ఏది? ( )
(ఎ) గడ్డి మొక్క (బి) చామంతి
(సి) గులాబి (డి) మేడి

10. గ్రామాల్లో ప్రజలు మాట్లాడుకునే భాష ఏది? ( )
(ఎ) వ్యవహారిక భాష (బి) గ్రాంధిక భాష
(సి) సాంస్కృతిక భాష (డి) ప్రాంతీయ భాష


11. ఇందులో ఉభయచర జీవి ఏది? ( )
(ఎ) పాము (బి) కుక్క (సి) కప్ప (డి) మేక

12. 'మొత్తం' అనగా గణితంలో ఏ ప్రక్రియ? ( )
(ఎ) కూడిక (బి) తీసివేత
(సి) గుణకారం (డి) భాగాహారం

13. ఎటు నుండి చదివినా ఒకేలా వచ్చే పదం ఏది? ( )
(ఎ) మరమర (బి) కచకచ
(సి) చకచక (డి) జలజ

14. ఇందులో పనిముట్టు కానిది ఏది? ( )
(ఎ) పుస్తకం (బి) గొడ్డలి
(సి) రంపం (డి) కొడవలి

బి. గౌతమి, కే.కళాంజలి, డి.శివ లీల



## ఇంగ్లీష్ - వింగ్లీష్

## ఇంగ్లీష్ నేర్చుకుందాం!

Learning English is Fun!

WHERE? : ఎక్కడ?

"Where" is a magic word we use to find things!

Where అనేది మనం వస్తువుల గురించి లేదా ప్రదేశాల గురించి అడిగేటప్పుడు ఉపయోగించే ఒక ప్రశ్న వంటి పదం!

- It asks about place, location, or position.
  ఇది ఒక స్థలం, ప్రదేశం లేదా స్థితి గురించి అడుగుతుంది.



1: జంతువులను వెతకండి! Find the animals

Find the following animals and circle them
కింది జంతువులను బొమ్మలో వెతికి సున్నా చుట్టండి.

Giraffe -జిరాఫీ, Lion-సింహం, Rabbit-కుందేలు, Snake-పాము, Owl- గుడ్లగూబ, Duck-బాతు, Crocodile- మొసలి.

2: ప్రశ్నలు అడగడం నేర్చుకుందాం! Let's frame questions!

చిత్రాన్ని చూడండి.. ప్రశ్నలు అడగండి!

Example: Where is the snake? పాము ఎక్కడ ఉంది?

**ఇప్పుడు మీరు ప్రయత్నించండి:**

1. Where is the ______________? సింహం ఎక్కడ ఉంది ?
2. Where is the ______________? జిరాఫీ ఎక్కడ ఉంది ?
3. Where is the ______________? బాతు ఎక్కడ ఉంది ?

**కింది వాక్యాలను వీలైనన్ని ఎక్కువ సార్లు పైకి చదవండి**

- Where do you play?
  నువ్వు ఎక్కడ ఆడుకుంటావు?
- Where do you put your books?
  నీ పుస్తకాలు ఎక్కడ పెడతావు?
- Where does your mother cook?
  నీ అమ్మ ఎక్కడ వంట చేస్తుంది?
- Where do birds live?
  పక్షులు ఎక్కడ నివసిస్తాయి?
- Where do you swim?
  నువ్వు ఎక్కడ ఈత కొడతావు?
- Where do you want to go when you grow up?
  నువ్వు పెద్దయ్యాక ఎక్కడికి వెళ్లాలనుకుంటున్నావు?

మీరు ఇలాంటి వాక్యాలు రాయడానికి ప్రయత్నం చేసి చూడండి.

Exercise :

Where — is — your pen / your ring / your friend / your cat / your dog / your chair — ?

----------------------------------------

----------------------------------------

----------------------------------------

----------------------------------------

----------------------------------------

----------------------------------------

చిట్కా-Tip: ఎప్పుడైనా ఏదైనా వస్తువు కనపడనప్పుడు, Where is my pen? లేదా Where is my bag? అని అడగడం ప్రాక్టీస్ చేయండి!

రచన: యామిని ,
అసోసియేట్, చిగురు టీం.



ఏం.పవిత్ర , ఐదవ తరగతి, రెడ్డి వారి పల్లి



ఏం.అను శ్రీ ,3వ తరగతి, శ్రీహరిపురం
చాచా నెహ్రు బాలల సంఘం




యం. గంగోత్రి ,7వ తరగతి ,
ముష్టికోవెల, కృష్ణ జింక బాలల సంఘం





బి. సాత్విక ,ఏడవ తరగతి, మునిమడుగు




బి.యశ్వంత్ , ఐదవ తరగతి ,v.g.పాలెం




ఎస్. ప్రియ, ఆరో తరగతి,
బృందావన బాలల సంఘం



మీ.పృథ్వి , 6వ తరగతి , రెడ్డివారి పల్లి ,
ప్రగతి బాలల సంఘం



ఎస్.దయాసాగర్ ,6వ తరగతి, చిన్నపరెడ్డిపల్లి ,
ఆకాశం బాలల సంఘం



కార్.రజిత, ఎనిమిదో తరగతి.
బూది పల్లి, కందిరీగ బాలల సంఘం



ఎన్.గీతస్వి , పెనుగోలు , తంగేడు బాలల సంఘం



పి.గుణ శ్రీ,5వ తరగతి, వెంకటాపురం,
తామర పువ్వు బాలల సంఘం

సి.కే శైలజ, మునిమడుగు , సింహం బాలల సంఘం



మీ.యామిని బాయి, 5వ తరగతి
పాలపుంత బాలల సంఘం





ఇ.నందీష్ , 7వ తరగతి, శేషాపురం



జి.మేఘన, ఐదవ తరగతి, చిన్నపరెడ్డిపల్లి




యూ. రాధిక, 7వ తరగతి,
తాబేలు బాలల సంఘం శేషాపురం



ఇ.రాఘువేంద్ర నాయక్, 9వ తరగతి



కే.చరిత సంజన ,
నారా నాగే పల్లి,
సరోజినీ నాయుడు బాలల సంఘం



కే. ప్రవీణ్ , ఏడవ తరగతి, కనుముక్కల



ఈ. రాఘువేంద్ర నాయక్ ,
9వ తరగతి, పెద్దమ్మ తల్లి బాలల సంఘం



పి.మనోక్త ,ఎనిమిదో తరగతి, గుర్రాలపల్లి ,
మదర్ తెరిసా బాలల సంఘం



ఎన్.కీర్తన సాయి,7వ తరగతి ,ముష్టి కోవెల,
కృష్ణ జింక బాలల సంఘం



హెచ్.శైలజ , ఐదవ తరగతి ,
సింహం బాలల సంఘం

# మాక్ అసెంబ్లీ



మన దేశం ప్రజాస్వామ్య దేశం. అంటే ప్రజల కోసం, ప్రజలతో కలిసి ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ పని ఎలా జరుగుతుందో తెలుసుకునే ఒక ఆసక్తికరమైన కార్యక్రమమే మాక్ అసెంబ్లీ.

మాక్ అసెంబ్లీ అంటే నిజమైన అసెంబ్లీ సమావేశంలా నటిస్తూ చేసే విద్యా కార్యక్రమం. ఇందులో విద్యార్థులే ఎమ్మెల్యేలు, మంత్రులు, స్పీకర్ లాగా పాత్రలు పోషిస్తారు. ఇలా చేస్తూ అసెంబ్లీ ఎలా పనిచేస్తుందో ప్రత్యక్షంగా నేర్చుకుంటారు.

అసెంబ్లీ అనేది రాష్ట్రానికి చాలా ముఖ్యమైన స్థలం. అక్కడ ప్రజల సమస్యల గురించి చర్చ జరుగుతుంది. కొత్త నియమాలు, చట్టాలు చేయాలంటే ముందుగా బిల్లులు ప్రవేశపెడతారు. వాటిపై సభ్యులు మాట్లాడి, చివరికి ఓటింగ్ చేసి నిర్ణయం తీసుకుంటారు. మాక్ అసెంబ్లీలో కూడా ఇదే విధంగా జరుగుతుంది. ఒక విద్యార్థి స్పీకర్ పాత్ర పోషించి సభను నిర్వహిస్తాడు. కొందరు మంత్రులుగా ఉండి ప్రశ్నలకు సమాధానాలు చెబుతారు.

ఇంకొందరు ప్రతిపక్ష సభ్యులుగా ప్రశ్నలు అడిగి తమ అభిప్రాయాలు చెబుతారు. చివరగా ఓటింగ్ చేసి నిర్ణయం తీసుకుంటారు.

ఈ కార్యక్రమం వల్ల పిల్లల్లో ఎన్నో మంచి గుణాలు పెరుగుతాయి. వేదికపై మాట్లాడే ధైర్యం వస్తుంది. నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. తమ ఆలోచనలను స్పష్టంగా చెప్పడం నేర్చుకుంటారు. అలాగే ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం కూడా అలవాటు అవుతుంది.
మొత్తానికి, మాక్ అసెంబ్లీ అనేది ఆటలా కనిపించినా చాలా గొప్పగా నేర్పించే కార్యక్రమం. ఇది విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేస్తుంది.

## ఇదంతా ఎందుకు చెబుతున్నామో తెలుసా?

మన శివ బాలల సంఘం సభ్యుడు, పదవ తరగతి చదువుతున్న కె. జయవర్ధన్ మాక్ అసెంబ్లీకి ఎంపికై అసెంబ్లీలో పాల్గొని వచ్చాడు.
అక్కడ తనకు వచ్చిన అనుభవాలను ఇప్పుడు మనతో పంచుకోబోతున్నాడు!

నా పేరు K. జయవర్ధన్. మాది కొండసముద్రం గ్రామం, శివ బాలల సంఘం. ప్రభుత్వం నవంబర్ 26న నిర్వహించిన మాక్ అసెంబ్లీ (లో) నేను మాక్ అసెంబ్లీలో పాల్గొనడం చాలా సంతోషం.

ఎంపిక ప్రక్రియ..?

ఈ మాక్ అసెంబ్లీ ఎంపిక చాలా క్లిష్టమైనది. మన రాష్ట్రం లో ఉన్న 8,9,10 పిల్లలు దాదాపు రెండు లక్షల మంది నుంచి 175 పిల్లలకు మాత్రమే మాక్ అసెంబ్లీలో పాల్గొనడానికి అవకాశం వుంటుంది. దీంతో మనం అర్థం చేసుకోవచ్చు. ఎంపిక కావడం ఎంత కష్టమైనా! ఇందులో 3 levels :- School level, mandal level, constituency level ఇవన్నీ లో నేను 1st రావడం జరిగింది. Constituency level లో 14 మంది పిల్లలతో పోటీచేయడం జరిగింది. ఆ 15 మంది లో ఒక్కడే మాక్ అసెంబ్లీకి వెళ్తారు. అదే నేనే.

ఇతర పిల్లలతో పరిచయం:-

మాకు విజయవాడ లో Training ఇవ్వడం జరిగింది. అక్కడ చూస్తే మొత్తం ఆంధ్రప్రదేశ్ ఉంది. ఎందుకంటే శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం అన్ని జిల్లాల పిల్లలు అక్కడే వున్నారు. ఒక్కొక్కరిది ఒక్కొక్క మాట.

(2)

అది. మన మాతృభాష తెలుగే కావచ్చు. కానీ యాస వేరు. నేను అక్కడ 2 రోజులు 3 రాత్రులు ఉన్నాను. అనేక మంది తో పరిచయం. ఇది నా జీవితంలో ఒక మంచి అనుభవం. అలాగే అక్కడకు వచ్చిన ఒక్కొక్క పిల్లాడు ఒక కథని చెప్పవచ్చు. ఎందుకంటే అందరూ పిల్లలు కొన్ని వందల మంది లో నుంచి 1st వచ్చినవారే.

మాక్ అసెంబ్లీ లో అనుభవాలు.

ఇలాంటి అవకాశం వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. కానీ వచ్చింది. ఇలాంటి అవకాశం అందరికీ రాదు. మాకు వచ్చింది ఆ రోజు మేమే ఎమ్మెల్యేలు గా ఉండడం. మేమే బిల్లు ప్రవేశపెట్టి మేమే ఆమోదించడం మాకు చాలా ఆనందంగా వుంది. నా ప్రతిపక్ష ఎమ్మెల్యేలు గా అవకాశం ఇచ్చారు. ప్రభుత్వం తీసుకొంటున్న నిర్ణయాల పై ప్రశ్నలు వేయడం జరిగింది. ఒక విద్యార్థి మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పీకర్ పోడియం వద్ద వెళ్లడం జరిగింది. అలాగే ఆ రోజు అందరి మంత్రులను, ముఖ్యమంత్రి గారిని దగ్గర నుంచి చూడటం చాలా సంతోషంగా వుంది. అలాగే ఆ రోజు Real Assembly, council buildings లోకి వెళ్ళి చూడటం నా అదృష్టం. అక్కడ ఏమి జరుగుతుందో స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు,

నేను మాక్ అసెంబ్లీకి వెళ్ళడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర.

నేను మాక్ అసెంబ్లీకి ఎంపిక కావడం లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల పాత్ర చాలా వుంది. వారు లేనిది ఒక విద్యార్థిగా ఇది సాధించలేకపోయాను. అందుకు మా H.M సార్ శ్రీకాంత్ సార్ గారికి అలాగే అందరికీ ధన్యవాదాలు.



బాలసంఘం పాత్ర:-

బాలలసంఘం లో నేను 5 సం|| పనిచేయడం జరిగింది. 3 సం|| మండల లీడర్లుగా, 1 సం|| ఫెడరేషన్ లీడర్ గా పనిచేయడం వల్ల దాదాపు సమావేశాల్లో మీటింగ్ లకు హాజరుకావడం. అందరి పిల్లలతో మాట్లాడడం వల్ల నాకు "స్టేజ్ ఫియర్" పోయింది. అందువల్ల అన్ని స్థాయిల్లో బాగా మాట్లాడటం వల్ల నేను మాక్ అసెంబ్లీకి ఎంపిక అవడం జరిగింది. నా విజయంలో బాలల సంఘానికి కూడా భాగం వుంది.

K. జయవర్ధన్
10వ తరగతి.
శివ బాలల సంఘం.

సేకరణ: కె.సి. నరసిహమూర్తి , సేంద్రియ వ్యవసాయ కార్యకర్త , టింబక్టు కలెక్టివ్




చిరునామ : టింబక్టు కలెక్టివ్, మోడల్ స్కూలు దగ్గర, చెన్నేకొత్త పల్లి(గ్రా)(పో)(మం), శ్రీ సత్యసాయి(జిల్లా), ఆంధ్రప్రదేశ్- 515 101

టింబక్టు కలెక్టివ్
చైల్డ్ లైన్ నెంబరు
8374843284

Scan for more issues

మరిన్ని సంచికల కోసం స్కాన్ చేయండి.

the timbaktu collective
life, we celebrate you